క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌ను నమ్మే పరిస్థితి లేదు

- బీజేపీ మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం



మాట్లాడుతున్న కెఎస్ రత్నం

చేవెళ్ల: రాష్ట్రంలో ప్రజలను మోసం చేసి పాలన చేస్తున్న బీఆర్‌ఎస్‌ని నమ్మే పరిస్థితి లేదని వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని పార్టీ మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని వేంకటేశ్వరగార్డెన్‌లో ఆదివారం కార్యకర్తలు, బూత్‌స్థాయి, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. బీజేపీని ఎలా ప్రజల్లోకి తీసుకెళ్తే విజయం సాధిస్తామని అందరి అభిప్రాయలను సేకరించారు. అందరి ఆలోచనల మేరకు త్వరలోనే గ్రామాల్లో ప్రచారం ప్రారంభించుకుందామని కెఎస్ రత్నం అన్నారు. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం దోపిడీ, దొంగల ప్రభుత్వంగా వ్యవహరించిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. ఈ సమావేశంలో వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, అనంత్‌రెడ్డి, అల్లాడ శ్రీనివాస్, పత్తి సత్యనారాయణ, అత్తెల్లి అనంత్‌రెడ్డి, శర్వలింగం, ప్రవీన్, అభిలాస్, అశోక్, శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి, క్రిష్టారెడ్డి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో బీజేపీ నేతలు

షాద్‌నగర్: మండల పరిధిలోని దూసకల్ గ్రామానికి చెందిన పలువురు యువకులు ఆదివారం బీజేపీ మండల అధ్యక్షుడు దొడల వెంకటేశ్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్యలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నవీన్‌గౌడ్, వంశీగౌడ్, విష్ణు, శ్రీధర్, శివ, సాయి, చంటి, మహేశ్, నర్సింలు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో దేపల్లి అశోక్‌గౌడ్, శేరివిష్ణువర్ధన్‌రెడ్డి, చెట్ల వెంకటేశ్, ప్రేమందర్‌రెడ్డి, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

జోరందుకున్న ప్రచారం



ఆగిర్యాలలో ఇంటింటి ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు

కొందుర్గు: ఎన్నికల సమయం దగ్గర పడేకొద్ది అన్ని రాజకీయ పార్టీల నాయకులు తమ ప్రచారాలను ముమ్మరం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభ్యర్థులు ఖరారు కావడంతో ఆ పార్టీల నాయకులు కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాల్లో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు, బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తేనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని, గ్యారంటి లేని పార్టీకి ఓటువేసి మోసపోకండని బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. ఇక బీజేపీ, బీఎస్‌పీ పార్టీలు నేటికి అభ్యర్థిని ఖరారు చేయకపోవడంతో ఆశావహులందరు తమ తమ ప్రచారాలను కొనసాగిస్తున్నారు.

ఆశీర్వదించి గెలిపించండి



కాంగ్రెస్‌లోకి చిన్నమంగళారం రైతులు

మొయినాబాద్‌రూరల్: ఎన్నికల్లో ఆశీర్వదించి కాంగ్రెస్‌ను గెలిపించాలని చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి భీంభరత్ అన్నారు. చిన్నమంగళారం గ్రామానికి చెందిన రైతులు, యువకులు ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా భీంభరత్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ప్రభుత్వ మార్పు కోరుకుంటున్నారని అందుకే ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. పదేళ్ల పాలనలో బీఆర్‌ఎస్ చేసింది శూన్యమేనని కేవలం ప్రభుత్వ పథకాలతో ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ని ఆశీర్వదించి గెలిపిస్తే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో పూలగుర్ల గోపాల్‌రెడ్డి, ఆడెం విజయరామ్‌రెడ్డి, నాగులపల్లి నారాయణ, వడ్డె నర్సింహులు, రైతులు, యువకులు భీంభరత్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్‌రావు, నాగులపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి



మహాలింగపురంలో ఇంటింటి ప్రచారంలో కాలె యాదయ్య



మాట్లాడుతున్న కార్తీక్‌రెడ్డి

- మూడోసారి అధికారం మాదే
- ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య
- 111జీవో ఎత్తివేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే
- జోన్ల ఏర్పాటు కొనసాగుతుంది
- చేవెళ్ల నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి

శంకర్‌పల్లి: సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్ చేవెళ్ల నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యతో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలో చేవెళ్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. గత 10సంవత్సరాల క్రితం చేవెళ్ల నియోజకవర్గ పరిస్థితి అయోమయంగా ఉండేదన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి మూడో సారి యాదయ్యను గెలిపించాలని ఆయన కోరారు. 111జీవో సడలింపుపై ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఎన్నికల అనంతరం జోన్‌ల ఏర్పాటు జరుగుతుందని, అన్ని రకాల కట్టడాలకు, వెంచర్లకు అనుమతులు ఇస్తారన్నారు. ప్రతిపక్షాల మాటలను ప్రజలు నమ్మొద్దన్నారు. అభివృద్ధిలో రాష్ట్రం నెంబర్ వన్‌లో దూసుకపోతుందన్నారు. కర్ణాటక రైతులు తెలంగాణకు వచ్చి ఆందోళనలు చేస్తున్నారన్నారు. కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కర్నాటకలో వలె 5గంటల కరెంట్ ఇస్తామని చెబుతున్నారన్నారు. ఈ విషయంలో రైతులు ఆలోచించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దలారి వ్యవస్థ వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన నియోజకవర్గాలు 31 ఉండగా చేవెళ్ల నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ భారీ మెజార్టీ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గంలో ప్రజలు మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. శంకర్‌పల్లి మండలంలోని కొండకల్ గ్రామంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేశారన్నారు. నవాబ్‌పేట్ మండలంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బద్దం శశిధర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాపారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు వెంకట్‌రెడ్డి, ఒగ్గు మల్లేశం, రాజు నాయక్, మండల అధ్యక్షుడు గోపాల్, మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్‌ఖన్నా, మండల యువజన విభాగం అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ యువజన విభాగం అధ్యక్షుడు పాండురంగారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, సాత ప్రవీణ్‌కుమార్, గోపాల్‌రెడ్డి, బొల్లారం వెంకట్‌రెడ్డి, కాంతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మూడోసారి..

రాష్ట్రంలో మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టబోతుందని చేవెళ్ల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. ఆదివారం మండలంలోని మహాలింగపురం, లక్ష్మారెడ్డిగూడ, గాజులగూడ గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లోని ప్రతీ ఇంటికి వెళ్లి బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. మూడో సారి తనకు ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60ఏళ్ల పాలనలో రాష్ట్రం నీళ్లు, నిధులు, అభివృద్ధిలో దోపిడీకి గురైందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, రైతు బీమా పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. కళ్యాణ లక్ష్మీ, శాదీ ముబారక్ పథకాల ద్వారా పేదింటి యువతుల వివాహాలకు రూ. 1,00,116 అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. మూడోసారి అధికారంలోకి వస్తే పింఛన్ డబ్బులను రూ.5,016 పెంచనున్నట్లు చెప్పారు. వికలాంగులకు రూ. 6,016, రూ.400లకే గ్యాస్ సిలిండర్, రైతు బంధు రూ.16వేలకు పెంచనున్నట్లు చెప్పారు. అన్నపూర్ణ పథకం క్రింద సన్న బియ్యం అందించడంతో పాటు మహిళా సంఘాలకు సొంత భవనాలు, రుణాలను మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు.

మహాలింగపురంలో యాదయ్యకు చుక్కెదురు...

శంకర్‌పల్లి మండలంలోని మహాలింగాపురం గ్రామానికి ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే కాలె యాదయ్యకు చుక్కెదురయ్యింది. ప్రచారం నిర్వహించిన అనంతరం ప్రచారం రథంలో నుంచి మాట్లాడుతుండగా వృద్ధులకు, ఒంటరి మహిళలకు పింఛన్‌లు రావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. మరి కొందరు తమ గ్రామానికి ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల అనంతరం అర్హులందరికీ పింఛన్ మంజూరయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

సంక్షేమం, అభివృద్ధి లక్ష్యం

- ఎమ్మెల్యే కాలె యాదయ్య సతీమణి, జెడ్పీటీసీ కాలె జయమ్మ
- చేవెళ్లలో ఎన్నికల ప్రచారం



చేవెళ్ల: ఎన్నికల ప్రచారంలో కాలె జయమ్మ, కాలె భవాని

చేవెళ్ల: సంక్షేమం, అభివృద్ధి బీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, అవి కొనసాగాలంటే మళ్లీ తమ పార్టీనే గెలిపించాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య సతిమణి, నవాబుపేట జెడ్పీటీసీ కాలె యాదమ్మ, కోడలు నవాబుపేట ఎంపీపీ కాలె భవాని, ఎంపీపీ ఎం విజయలక్ష్మీ, జెడ్పీటీసీ ఎం మాలతిలు అన్నారు. కేసారం, మండలకేంద్రంలోని సీపీఐ, రంగారెడ్డి, హౌసింగ్‌బోర్డు కాలనీలలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బీఆర్‌ఎస్‌నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలంటే మళ్లీ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వమే రావాలని చెప్పారు. ఎమ్మెల్యేగా కాలె యాదయ్యను మరోసారి గెలిపించాలని వారు కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కాలె యాదయ్యను గెలిపించుకోవాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో సర్పంచులు వెంకటేశంగుప్తా, మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి, నరహరిరెడ్డి, శివారెడ్డి, ప్రభాకర్, ఎం. రమణారెడ్డి, క్రిష్ణారెడ్డి, మిట్ట రంగారెడ్డి, లతరంగారెడ్డి, నరేందర్, తోట చంద్రశేఖర్, నాగార్జున్‌రెడ్డి, కేసారం రాముగౌడ్, రవీందర్‌రెడ్డి, నర్సింలు, క్రిష్ణ, జంగయ్య, తిరుపతిరెడ్డి, జైపాల్‌రెడ్డి, రంగారెడ్డి, చింటూ, కసిరే వెంకటేశ్, సత్యనారాయణ, వెంకటేశ్, ఎల్లయ్య, గని, నర్సింలు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత దూషణలు సరికాదు



మాట్లాడుతున్న నాయకులు

- బీఆర్‌ఎస్ నాయకుల హెచ్చరిక

కొత్తూరు: షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను హీరో కమల్‌హాసన్‌ను మించిన మహా నటుడని ఇటీవల మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదని మండల బీఆర్‌ఎస్ నాయకులు హెచ్చరించారు. మండలకేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఆయన కుమారులపై చేస్తున్న వ్యక్తిగత విమర్శలను వెంటనే మానుకోవాలన్నారు. లేని పక్షంలో బీఆర్‌ఎస్ నాయకుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందన్నారు. నియోజకవర్గంలో ఏ ప్రజాప్రతినిధిని కూడా ఎమ్మెల్యే ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెట్టలేదన్నారు. పాలన వ్యవహారంలో కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగతంగా ఆరోపిస్తున్నట్లుగా ఎమ్మెల్యే కుమారుల ప్రమేయం ఎంతమాత్రం లేదన్నారు. వారు పేర్కొన్నట్లుగా షాద్‌నగర్‌కు ముగ్గురు ఎమ్మెల్యేలు కాదని కాంగ్రెస్‌కు ఓటేస్తే ముప్పెమంది ఎమ్మెల్యేలుగా చలామణి అవుతారన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో షాద్‌నగర్‌లో జరగని అభివృద్ధి బీఆర్‌ఎస్ పాలనలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తొమ్మిదేళ్లలో చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె సత్యనారాయణ, కట్లెం నర్సింహ్మారెడ్డి, లింగంనాయక్, బాలయ్య, జైపాల్, దామోదర్‌రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ది నియంతృత్వ పాలన

- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి



బైర్కాన్‌పల్లి ప్రచారంలో వీర్లపల్లి శంకర్

కేశంపేట: నియంతృత్వ పాలన చేస్తున్న బీఆర్‌ఎస్‌ను ప్రజలు ఓడించాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడ వీరేశ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బైర్కాన్‌పల్లి, మంగళిగూడ, కొనాయపల్లి, సంతాపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ చేపట్టబోయే ఆరు గ్యారంటీలపై ప్రజలకు వివరించారు. నిరాంకుశ పాలన చేస్తున్న బీఆర్‌ఎస్‌కు, కుటుంబ పాలనకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. మహిళలకు నెలకు రూ.2,500లు, గ్యాస్ సిలిండర్‌ను రూ.500లకే అందిస్తామని వారు తెలిపారు. గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి మాత్రమే కన్పిస్తుందని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా చేసిందేమిలేదని విమర్శించారు. కేశంపేట గ్రామంలోని ఓఫంక్షన్ హాల్‌లో బోధునంపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బైర్కాన్‌పల్లిలో హోరాహోరి నినాదాలు..

మండల పరిధిలోని బైర్కాన్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్, జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డిలు పాల్గొని మాట్లాడుతుండగా అక్కడే ఉన్న బీఆర్‌ఎస్ నాయకులు జై కేసీఆర్, జై అంజయ్యయాదవ్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్, జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డిలు మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌లో అవమానాలు భరించలేకనే పార్టీలు మారుతున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ పాలన రజాకార్ల పాలనను తలపిస్తుందన్నారు.

చర్చకు సిద్ధం...

మండల పరిధిలోని సంగెం గ్రామంలోని సర్వేనంబర్ 176లో భూమి వాటాలో అవకతవకల పైన చర్చకు సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. ఇటీవల ఈ సర్వేనంబర్ పైన పట్టాదారు ఒక్కరు ఎంపీపీ రవీందర్ యాదవ్ ప్రోద్బలంతోనే తన వాటా మరోకరికి బదిలీ జరిగినట్టు పట్టాదారు ఆరోపించారు. దీంతో బీఆర్‌ఎస్ నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించి ఎలాంటి అవకతవకలు జరగలేదని, చర్చకు రావాలంటూ ప్రతిసవాలు విసిరారు. ఈ కార్యక్రమాల్లో వెంకట్‌రాంరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రూప్లానాయక్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తాళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997-98 పదోతరగతి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

షాబాద్: షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1997–98 పదోతరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు బాల్‌రాజ్, రాంరెడ్డి, పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. పాఠశాలలో చదువుకున్న రోజులను వారు గుర్తు తెచ్చుకున్నారు. పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. మొత్తం 83 మంది విద్యార్థులకు 60మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం చిన్ననాటి మిత్రులు ఒకేచోట చేరి వారు చేసిన చిలిపి చేష్టలు, అల్లరి కేకలు, ఉపాధ్యాయుల బెత్తం దెబ్బలు గుర్తుచేసుకున్నారు. 25 ఏళ్ల తర్వాత కలుసుకొని ఆనందంగా గడిపారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను వారు నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పాండు, నాగేందర్‌రెడ్డి, సుధాకర్, నర్సింహారెడ్డి, మల్లేష్, నర్సింహులు, మహేందర్‌రెడ్డి, అశోక్, కృష్ణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అధికారం ఖాయం

శంకర్‌పల్లి: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని చేవెళ్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీంభరత్ భార్య జ్యోతి అన్నారు. కాంగ్రెస్‌కి ఓటు వేసి తన భర్తను గెలిపించాలని ఆదివారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పాలనలోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు కె ఉదయమోహన్‌రెడ్డి, శంకర్‌పల్లి మండల అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు వై ప్రకాష్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి



చేవెళ్ల: దేవునిఎర్రవల్లి ప్రచారంలో భీంభరత్

- కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీంభరత్
- చేవెళ్ల మండలంలో ప్రచారం ప్రారంభం

చేవెళ్ల: నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వండని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ పేర్కొన్నారు. చేవెళ్ల మండలంలోని దేవునిఎర్రవల్లి, ఊరేళ్ల, మొండివాగు, మల్కాపూర్, కుమ్మెర, రావులపల్లి, ముడిమ్యాల గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్‌కి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. అయా గ్రామాల్లో మహిళలు, ప్రజలు మంగళహారతులతో బ్రహ్మరథం పడుతున్నారు. భారీ ర్యాలీలతో స్వాగతం పలుకుతున్నారు. అయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు మేలు జరిగిందంటే అది కాంగ్రెస్‌తోనే జరిగిందన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మళ్లీ ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు రూ.500లకు గ్యాస్ సిలిండర్, మహిళలకు రూ.2,500లు, ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేసి తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయ కమిటీ చైర్మన్ చింపుల సత్యనారాయణరెడ్డి, పీసీసీ నాయకులు జనార్ధన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్‌లు డీవీఆర్, గోనె ప్రతాప్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, సర్పంచ్ శైలజ, పార్టీ మహిళ అధ్యక్షురాలు సమత, సరిత, వీరేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ యాదమ్మ, ఆగిరెడ్డి, శ్రీనివాస్, పెంటారెడ్డి, రాములు, మల్లేశ్, బక్కయ్య, మద్దెల శ్రీనివాస్, బి. యాదిరెడ్డి, ప్రభాకర్, కుమార్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి



చేవెళ్ల: కమ్మెట గ్రామంలో ఆయా పార్టీలకు చెందిన వారిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాలె యాదయ్య

చేవెళ్ల: రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని గ్రహించి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుతున్నారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండలంలోని కమ్మెట గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ చెందిన కార్యకర్తలు యువకులు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లోకి చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తులసీరాజు, మాజీ సర్పంచ్ హన్మంత్‌రెడ్డి, పెంటయ్య, రాంచంద్రయ్య, మాజీ ఎంపీటీసీ జంగయ్య, మాదవ్‌గౌడ్, అంజన్‌కుమార్, మల్లారెడ్డి, నరేందర్, బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో..

కొత్తూరు: కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా సహాయ కార్యదర్శి మైలారం రాఘవులతో పాటు మరికొంత మంది బీఆర్‌ఎస్‌లో చేరినట్లు స్థానిక కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వారికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, జంగయ్య, గోవర్ధన్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో..



మొయినాబాద్: మాట్లాడుతున్న కార్తీక్‌రెడ్డి

మొయినాబాద్: బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ఉన్నాయని చేవెళ్ల నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి అన్నారు. అంజనాదేవి గార్డెన్‌లో ఆదివారం బీఆర్‌ఎస్ యువజన విభాగం విస్తృతస్థాయి సమావేశం మండల యూత్ అధ్యక్షుడు పూసల పరమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కడా కూడా శాంతి భద్రతల సమస్యలు తలెత్తలేదన్నారు. శాంతిభద్రతలను కాపాడటంలో ప్రభుత్వం విజయవంతమైందన్నారు. యువజన విభాగం నెల రోజులు కష్టపడి పనిచేసి ఎమ్మెల్యే యాదన్నను మూడో సారి గెలిపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న, ఎంపీపీ నక్షత్రం, జెడ్పీటీసీ శ్రీకాంత్, వైస్ ఎంపీపీ మమత, ఏఎంసీ వైస్ చైర్మన్ రవుఫ్, మాజీ వైస్ చైర్మన్‌లు డప్పు రాజు, వెంకట్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు జయవంత్, సుధాకర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి నర్సింహ్మాగౌడ్, ఎంపీటీసీ మల్లేష్, సర్పంచ్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు గీతావనజాక్షి, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వాస్తవాలు మాట్లాడితే జీర్ణించుకోలేరు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్‌రూరల్: బీఆర్‌ఎస్ పాలనపై వాస్తవాలను మాట్లాడితే ఆ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్లచెన్నయ్య ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీసీసీ సభ్యులు మహ్మద్‌అలీఖాన్‌బాబర్, ఎస్టీసెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ రఘు, పార్టీ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి మాట్లాడారు. పెంజర్ల సభలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లిప్రతాప్‌రెడ్డి రాజకీయ విమర్శలు చేస్తే అందుకు ప్రతిగా రాజకీయ విమర్శలు చేయాలే కానీ పరుష పదజాలం వాడటం బాధాకరమన్నారు. బీఆర్‌ఎస్‌ని వీడి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లిప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీలు తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు జమ్ముడ్‌ఖాన్ తదితరులు బీఆర్‌ఎస్ అవినీతి పాలనపై వాస్తవాలను మాట్లాడితే కొందరు నాయకులు పనిగట్టుకొని వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లిశంకర్ గెలిస్తే ప్రజలందరికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో శ్రీనునాయక్, రాజునాయక్ పాల్గొన్నారు.